# Integration of DigiLocker platform with Passport Services

February 19, 2021

---

# పాస్‌పోర్ట్ సేవలతో డిజిలాకర్ ప్లాట్‌ఫామ్ అనుసంధానం

ఫిబ్రవరి 19, 2021

1. గడిచిన 6 ఏళ్ల కాలంలో భారత్‌లో పాస్‌పోర్ట్ సేవలను అందించడానికి సంబంధించి పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్ అనే ఒక ప్రధానమైన డిజిటల్ పరివర్తను ప్రవేశపెట్టారు.

2. విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ వి. మురళీధరన్ నేడు ఈ కొత్త పథకాన్ని ఆరంభించారు. దీనిద్వారా దరఖాస్తుదారుడు భారత్‌లో ఎక్కడి నుంచైనా కూడా పాస్‌పోర్ట్ సంబంధ సేవల కోసం దరఖాస్తు చేసుకుంటున్నప్పుడు, భారత ప్రభుత్వం యొక్క డిజిలాకర్ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించుకోవచ్చు. ఈ కొత్త స్కీమ్‌ను ప్రారంభించడం ద్వారా, పాస్‌పోర్ట్ సేవల కోసం దరఖాస్తు చేసే దరఖాస్తుదారులు డిజిలాకర్‌లోకి తాము అప్‌లోడ్ చేసిన నిర్దిష్ట పత్రాల(డాక్యుమెంట్లు)కు సంబంధించిన లింక్‌ను అందజేయవచ్చు. పాస్‌పోర్ట్ సేవల కోసం అవసరమైన వివిధ డాక్యుమెంట్లను కాగిత రహిత పద్ధతిలో సమర్పించేందుకు ఇది పౌరులకు వీలు కల్పిస్తుంది. వారు తమ అసలైన (ఒరిజినల్) డాక్యుమెంట్లను వెంట తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. భారత్‌ను డిజిటల్ శక్తిసామర్థ్యాలు గల సమాజంగా అలాగే మేధోపరమైన ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రారంభించిన డిజిటల్ ఇండియా ఫ్లాగ్‌షిప్ కార్యక్రమంలో భాగంగా ఈ కీలమైన డిజిలాకర్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రభుత్వ క్లౌడ్‌లో పౌరులకు పంచుకోదగిన ప్రైవేటు స్పేస్‌ను ఈ డిజిలాకర్ అందిస్తుంది. ఈ క్లౌడ్ స్పేస్‌లో అన్ని డాక్యుమెంట్లు/సర్టిఫికేట్లు అందుబాటులో ఉంటాయి. కాగిత రహిత పాలన లక్ష్యంగా తీసుకొచ్చిన ఈ డిజిలాకర్ అనేది డాక్యుమెంట్స్/సర్టిఫికేట్స్ డిజిటల్ మార్గంలో జారీ మరియు తనిఖీ కోసం రూపొందించిన ప్లాట్‌ఫామ్. దీనివల్ల డాక్యుమెంట్లను భౌతికంగా ఉపయోగించడాన్ని నివారిస్తుంది. అదేవిధంగా, పాస్‌పోర్ట్‌లను ఒకసారి డిజిలాకర్‌లో అప్‌లోడ్ చేస్తే, అధీకృత యూజర్లు ఏ ప్రాంతం నుంచైనా వాటిని పొందవచ్చు, ఇది ముఖ్యంగా పాస్‌పోర్ట్‌ను పోగొట్టుకున్న సందర్భాల్లో చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

3. గడిచిన 6 ఏళ్లలో పాస్‌పోర్ట్ సంబంధ సేవల్లో చాలా మెరుగుదల చోటుచేసుకుంది. పౌరుల కోసం ఇ-పాస్‌పోర్ట్‌ను తీసుకొచ్చేందుకు కూడా మంత్రిత్వ శాఖ ప్రణాళికలు రూపొందిస్తోంది. విదేశీ విమానాశ్రయాల్లో

భద్రత పెరిగేందుకు మరియు ఇమిగ్రేషన్ ప్రక్రియల సదుపాయాలు మెరుగుపడేందుకు ఇది దోహదం చేస్తుంది. రానున్న పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్ వి2.0లో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషీన్ లెర్నింగ్, చాట్-బోట్, ఎనలిటిక్స్, రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ (ఆర్‌పీఏ) తదితర వర్ధమాన సాంకేతికతలను ఉపయోగించడం వల్ల పౌరులకు సేవలను వేగంగా అందించేందుకు అలాగే మెరుగైన అనుభూతికి దోహదం చేయనుంది.

**న్యూఢిల్లీ**

**ఫిబ్రవరి 19, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.